# పెన్ పవర్

9th HAPPY ANNIVERSARY

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు

9 సంవత్సరాల ప్రయాణం

సంపుటి : 10 సంచిక : 338 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం సోమవారం 19 ఆగస్టు 2024 వెల : 5/-రూ॥

VOLUME :10 ISSUE : 338 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM MON 19 AUGUST 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# మేడం హుకుం..!

## ఇది రాజుగాడి అడ్డా..!

### దేవుడి భూములు హాం.. ఫట్..

ఎపిసోడ్-5




- సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో చేరిన ఊసరవెల్లి అంటూ మెసేజ్ ట్రోలింగ్...
- శుక్రవారం ఊసరవెల్లి ని పనిలో నుంచి తీసేసిన అధికారి..
- మరి అనకొండ విషయంలో తనకు పట్టనట్టు ఎందుకు ఉన్నారో...?
- ఎవడు ఏం రాస్తాడో చూద్దాం..అంటున్న ఉమామహేశ్వరి...?
- ఆఫీస్ కి వచ్చి మీ పని మీరు చెయ్యండి...!
- అమ్మవారి దయతో మళ్లీ కార్యాలయంలో అడుగుపెట్టిన రాజుగాడి బృందం
- రాజుగాడి వికృత చేష్టలకు బెంబేలెత్తుతున్న ప్రభుత్వ ఉద్యోగులు...
- ప్రైవేట్ వ్యక్తులు గుప్పెట్లో తాడేపల్లిగూడెం సబ్ రిజిస్టర్ కార్యాలయం
- డిస్ట్రిక్ట్ రిజిస్ట్రారు గారు ఈ పాపంలో మీకు భాగస్వామ్యం ఉందా..?

వివరాలు 2లో..

**ఎడిటర్, తాడేపల్లిగూడెం పెన్ పవర్ ఆగష్టు19:** తాడేపల్లిగూడెం వాట్సప్ గ్రూపుల్లో సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో చేరిన ఊసరవెల్లి అంటూ మెసేజ్ ట్రోలింగ్... గ్రూపుల్లో ఆ మెసేజ్ ట్రోలింగ్ అవుతుండటం.. ఆ మెసేజ్ తన నోటీసు కు వచ్చిన వెంటనే, ఊసరవెల్లి ని పనిలో నుంచి తీసేసిన అధికారి.. మరి అదే అధికారి పేపర్లో ఎపిసోడ్స్ తో వరుస కథనాలు వస్తుంటే ఎందుకు సైలెంట్‌గా ఉంటున్నారు..? ఊసరవెల్లినే క్షణాల్లో తీసిన అధికారి మరి అనకొండ విషయంలో తనకు పట్టనట్టు ఎందుకు ఉన్నారో.. తెలుసా...? అయితే ఈ ఎపిసోడ్-5 లో వివరంగా ఇస్తున్నాం... మరెందుకు ఆలస్యం మన రాజుగాడి అడ్డా..! లోకి ఎంటర్ అయిపోదాం...



## హైదరాబాద్ లో పబ్ లపై పోలీస్ రైడ్స్.. 50 మంది అరెస్టు

- డ్రగ్స్ అరికట్టడంలో భాగంగా అధికారుల రైడ్స్
- స్పాట్ డ్రగ్ టెస్టింగ్ తో అనుమానితులకు పరీక్షలు
- పబ్ యజమానులకు పోలీసుల సీరియస్ వార్నింగ్

హైదరాబాద్ లో డ్రగ్స్ ను అరికట్టేందు కు పోలీసులు కఠినంగా వ్యవహరి స్తున్నారు. పబ్ లలో డ్రగ్స్ వాడకం పెరుగుతున్న క్రమంలో తరచూ దాడులు చేస్తూ కేసులు పెడుతున్నారు. తాజాగా శనివారం అర్ధరాత్రి సిటీలోని పలు పబ్ లలో అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు చెందిన 12 బృందాలు పాల్గొన్నాయి.

వివరాలు 2లో..

## జార్ఖండ్ రాజకీయాల్లో ట్విస్ట్ ..బీజేపీలోకి మాజీ సీఎం చంపై సోరెన్



**పెన్ పవర్ డెస్క్:** అసెంబ్లీ ఎన్నికల వేళ జార?ండ్ రాజ కీయాల్లో ట్విస్ట్ నెలకొంది. ఆరాష్ట్ర మాజీ సీఎం, జేఎంఎం ఎమ్మెల్యే చంపై సోరెన్ బీజేపీలో చేరనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆయన ఢిల్లీకి చేరుకున్నారు. అక్కడ కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా సమక్షంలో ఆయనతో పాటు మరో ముగ్గురు ఎమ్మె ల్యేలు కూడా కాషాయ తీర్థం పుచ్చుకోను న్నట్లు సమాచారం.

వివరాలు 2లో..

## కోల్ కతా హత్యాచార ఘటనను సుమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు




- కోల్ కతాలోని ఆర్జీ కర్ మెడికల్ కాలేజి ఆసుపత్రిలో దారుణం
- జూనియర్ డాక్టర్ పై అత్యాచారం, హత్య
- ఈ ఘటనపై విచారణ రేపు విచారణ జరపనున్న సీజేఐ ధర్మాసనం

వివరాలు 2లో..

## డాక్టర్లు నిరసన తెలపడం సబబే... కానీ డ్యూటీకి ప్రాధాన్యత ఇవ్వాలి

- కోల్ కతా హత్యాచార ఘటనను ఖండించిన మంత్రి పొన్నం
- సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునే ఘటన అని వెల్లడి
- నిందితులకు కఠిన శిక్ష పడాలని వ్యాఖ్యలు
- డాక్టర్లు ఓపీ సేవలు, ఎమర్జెన్సీ సేవలకు హాజరుకావాలని విజ్ఞప్తి

**పెన్ పవర్ డెస్క్:** కోల్ కతాలో ఓ జూనియర్ డాక్టర్ పై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలను రగిల్చింది. దేశవ్యాప్తంగా వైద్యులు, జూనియర్ డాక్టర్లు, వైద్య సిబ్బంది

వివరాలు 2లో..



## కమలా హారిస్ కంటే నేనే అందంగా ఉంట



**పెన్ పవర్ డెస్క్:** డెమోక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి కమలా హారిస్ భయంకరంగా నవ్వుతుందని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. ఆమె కంటే తానే చూడడానికి మంచిగా కనిపిస్తున్నానని తెలిపారు. పెన్సిల్వేనియాలోని విల్కెస్బారేలో జరిగిన ఎన్ని కల ప్రచార ర్యాలీలో ట్రంప్ మాట్లాడుతూ కమలా హారిసైపై తీవ్ర స్థాయిలో వ్యక్తిగత విమర్శలు చేశారు.

'కమలా నోరు మూసుకుని తిరుగుతోంది. ఆమె నవ్వాలని నేను కూడా

వివరాలు 2లో..

## సీఎం చంద్రబాబు గారూ...

## గ్రూప్-1 ప్రిలిమ్స్ అభ్యర్థుల తరపున మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాం

- గ్రూప్-2, డిప్యూటీ డీఈవో పోస్టులకు 1:100 నిష్పత్తిలో అభ్యర్థుల ఎంపిక
- గ్రూప్-1 అభ్యర్థులను కూడా ఇదే నిష్పత్తిలో ఎంపిక చేయాలన్న షర్మిల
- అభ్యర్థులకు న్యాయం చేయాలంటూ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి

వివరాలు 2లో..





## నేడు తిరుపతి శ్రీ సిటీలో సీఎం చంద్రబాబు పర్యటన

- శ్రీ సిటీలో పలు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్న చంద్రబాబు
- ఆయా సంస్థల ద్వారా రూ.900 కోట్ల పెట్టుబడులు
- 2,740 మందికి ఉపాధి
- మరో రూ.1,213 కోట్ల మే ఒప్పందాలు కుదుర్చుకోనున్న ఏపీ ప్రభుత్వం

వివరాలు 2లో..

## హైదరాబాద్ ను ముంచెత్తిన భారీ వర్షం

హైదరాబాదులోని పలు ప్రాంతాల్లో వర్షం

రోడ్లు జలమయం

పలుచోట్ల ట్రాఫిక్ కు అంతరాయం



**పెన్ పవర్ డెస్క్:** ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో గత కొన్నిరోజులుగా తెలంగాణలో వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాదు నగరాన్ని ఇవాళ కూడా వర్షం ముంచెత్తింది. నగరంలోని పలు ప్రాంతాల్లో ఈ మధ్యాహ్నం నుంచి వర్షం కురుస్తుండడంతో, పలు చోట్ల రోడ్లపైకి నీరు చేరింది. దాంతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. వాహనదారులు అవస్తలు పడుతున్నారు. ఉప్పల్, హయత్ నగర్, సికింద్రాబాద్, ఎల్బీనగర్, దిల్ సుఖ్ నగర్, తార్నాక, కోఠి, సోమాజిగూడ, నాంపల్లి ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రహదారులు జలమయం కావడంతో ఎల్బీనగర్–చాదర్ ఘాట్ మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

## సంపాదకీయం

### గ్యాస్ సమస్యతో బాధ పడుతున్నారా... అయితే వీటికి దూరంగా ఉండండి..

వర్షాకాలంలో చాలా మంది అజీర్ణంతో బాధపడుతుంటారు. వాతావరణంలో అధిక తేమ కారణంగా జీర్ణవ్యవస్థ మందగిస్తుంది. శరీరంలో బ్యాక్టీరియా పెరుగుదల ఎక్కువగా ఉంటుంది. దీంతో తిన్న ఆహారం జీర్ణం కాక చాలా ఇబ్బందులు పడుతుంటారు. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు కొన్ని రకాలు ఆహారపదార్థాలకు దూరంగా ఉండాలనా వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ఇప్పుడు అవేంటో చూద్దాం. . . వర్షాకాలంలో ఎక్కువ మంది వేయించిన ఆహారం, స్పైసీ ఫుడ్ తినడం వల్ల కూడా జీర్ణ వ్యవస్థపై భారం పడుతుంది. దీంతో అరుగుదల దెబ్బతిని ఆరోగ్య పరంగా అనేక సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. అందుకే వర్షాకాలం కొన్ని రకాల ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**గోధుమలు:** వీటిలో గ్లూటాన్ కంటెంట్ గోధుమల్లో అధికంగా ఉంటుంది. దీని వల్ల ఉబ్బరం వంటి అసౌకర్యాన్ని కలిగిస్తుంది. గ్లూటాన్ సెన్సిటివిటీలతో పాటు ఉదరకుహర వ్యాధి ఉన్న వారిలో అజీర్ణం సమస్య ఎక్కువగా ఉంటుంది. వర్షాకాలంలో జీర్ణ సమస్య వల్ల గ్లూటాన్ ఉన్న ఆహారాలను జీర్ణం అవడం కష్టంగా మారుతుంది. వర్షాకాలంలో వీలైనంత వరకు బ్రెడ్, పేస్ట్రీలు వంటి గోధుమ ఉత్పత్తులకు దూరంగా ఉండటం మంచిది.

**బార్లీ:** ఇందులో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. అయినా దీనిని తినడం వల్ల బరువు పెరిగే అవకాశం కూడా ఎక్కువగా ఉంటుంది. ఇదిలా ఉంటే ముఖ్యంగా వర్షాకాలంలో బార్లీతో తయారు చేసిన ఆహారం జీర్ణం అవడం చాలా కష్టం అవుతుంది. అజీర్ణంతో పాటు గ్యాస్ వంటి సమస్యలు రావడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది.

**మిల్లెట్స్:** వీటిలో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి జీర్ణం అవడం చాలా కష్టం. ముఖ్యంగా వర్షాకాలంలో జీర్ణ క్రియ మందగించినప్పుడు మిల్లెట్స్ వంటి ధాన్యాలు తినకుండా ఉంటే బాగుంటుంది. ధాన్యాలను ప్రాసెస్ చేయడం వల్ల జీర్ణ వ్యవస్థకు ఇది సవాలుగా మారుతుంది.

**ఓట్స్ :** మన శరీరం ఆరోగ్యంగా ఉండటానికి ఓట్స్ ఎంతగానో ఉపయోగపడతాయి. కానీ కొన్ని సార్లు అజీర్ణం సమస్యకు ఇది కారణం అవుతుంది. అందుకే సున్నితమైన జీర్ణ వ్యవస్థ ఉన్న వారు వర్షాకాలంలో ఓట్స్ కు దూరంగా ఉండటం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. అయినప్పటికీ ఈ సీజన్ లో ఓట్స్ తినకుండా ఉంటేనే మంచిది.

**జొన్నలు:** జొన్నలతో తయారు చేసిన పదార్థాలను వర్షాకాలంలో తింటే త్వరగా జీర్ణం కాక అజీర్ణ సమస్యతో ఇబ్బంది పడతారు. గ్యాస్ సమస్యతో బాధ పడే వారు జొన్నలు తినకుండా ఉంటే చాలా మంచిది. వర్షాకాలంలో అధిక పిండి పదార్థం కలిగిన జొన్నలు తినడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఈ సీజన్లో జొన్నలు తినడం వల్ల గ్యాస్, ఉబ్బరం, అజీర్ణం సమస్య పెరుగుతుంది.

**జంక్ ఫుడ్ :** మైదాతో తయారు చేసిన జంక్ ఫుడ్ తినడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. ముఖ్యంగా వర్షాకాలంలో జంక్ ఫుడ్స్ తినడం వల్ల ఈ సమస్యలు మరింత పెరుగుతాయి. నూడిల్స్, పిజ్జా, బర్గర్ వంటి వాటి వల్ల జీర్ణ సమస్యలు పెరుగుతాయి.

అందుకే వర్షాకాలంలో ఇలాంటి ఫుడ్ తీసుకోకుండా ఉంటే మంచిదని నిపుణులు చెబుతున్నారు. వీటికి బదులుగా బియ్యం, క్వినోవాతో పాటు ధాన్యాలను, సులభంగా జీర్ణమయ్యే ఆహారాలను తీసుకోవడం వల్ల వర్షాకాలంలో అజీర్ణం సమస్య పెరుగుతుంది.

# మేడం హుకుం...

- మొదటి పేజీ తరువాయి

ఏపిసోడ్ –5 లోకి వెళితే మన మేడంకు ఆఫీసులో... అందరూ చేసిన పనితో మేడంకు గతంలో చెప్పాం కథా... ఓ కథ. ముప్పై మూడు లక్షల కథ.. ఆ కథే... ఇక్కడ మళ్లీ ఆదే కథ మేడం రాజుగాడితో చెప్పారంటా...? మీ రాంగ్ ఎంట్రీ తో నాకు ముప్పైమూడు లక్షలు కట్టమని నోటీసు వచ్చింది...? ఈ తప్పు మీ అందరి సమక్షంలో జరిగింది కాబాట్టి, ఏం చేస్తారో నాకు తెలియదు...? ఏదో ఒకటి చేయ్యండి, రికవరీ చేయండి...? ఈ మాటలు అన్నది ఎవరో కాదండోయ్...! స్వయనా.. మన తాడేపల్లిగూడెం ఇంచార్జ్ సబ్ రిజిస్టర్ ఉమామహేశ్వరి గారు తన ప్రత్యేక ప్రయివేట్ సైన్యధ్యక్షుడు మన రాజుగాడితోనటా...? విశ్వాసనీయ సమాచారం ప్రకారం... (ఆగష్టు16, 2024 రాత్రి ) శుక్రవారం రాత్రి రాజుగాడి ఓ ప్రయివేటు మందు పార్టీలో చెప్పిన షాకింగ్ అంశాలు...? అబ్బో... ఇంకా చాలా ఉన్నాయిలేండి..., రాజుగాడు ఇంకా ఏమన్నాడంటే.. ఉమామహేశ్వరి మేడంకు కు ఇప్పుడు మనమే దిక్కు...? ఈ టైం ను మనం జగ్రత్తగా వాడుకోవాలి..! ఎలాంటి డాక్యుమెంట్లు ఉన్నా పార్టీలను పెట్టుకోండి.. పని చేసిపెడతా..! (శనివారం) రేపు కూడా మేడం సెలవులో ఉంటారు..? ఈ లోపు (మన రాజుగాడి గురువు చైన్ స్మోకర్ నుంచి రెండు సార్లు ఫోన్ కూడా వచ్చింది.. హా.. సార్ రేపు తప్పకుండా వెళ్ళిపోతున్నాను సార్... ఈ రోజు మనం ఇచ్చిన ఝలక్ కి అందరికీ మైండ్ దోబ్బింది...సార్ (సోషల్ మీడియాలో ట్రోలింగ్ మెసేజ్..?) మేడం కూడా ఫోన్ చేసి రేపు ఆఫీసుకు వచ్చేయమని చెప్పింది సార్... రేపు మాత్రం సాయిని నాకు ఒకసారి ఫోన్‌చేసి రమ్మని చెప్పండి... ఆఫీస్‌లో పరిస్థితి చూసి పనిచేసేద్దాం...! ఒకే సార్.. ఒకే సార్... గుడ్ నైట్ సార్..) సార్ ఫోన్ లే... రేపు మనం అందరం ఆఫీసులోకి ఎంట్రీ ఇచ్చేద్దాం..! ఏంటీ ఇకేమీ ఆలోచించవద్దు..! ఏంటి..? ఓకేనా..! సోమవారం నుంచి మన పనులు మనం చేసుకుందాం. మీలో ఎవరికైనా 2వ ఎంట్రీ (దొంగ) రిజిస్ట్రేషన్లు చేయాలంటే ముందుగానే చెప్పండి. అని సెలవిచ్చాడు మన రాజుగాడు.

ఇక అసలు కథ కు వచ్చేద్దాం... గతంలో మేము చెప్పినట్టు ఈ ఎపిసోడ్–5కి విత్ ప్రూఫ్ తో దిగిపోయాం... పెన్ పవర్ ఇన్వెస్టిగేషన్ టీం ఇచ్చిన లీడ్స్ చూస్తే... మొదటిగా దేవుడి గుడితోనే వీరి దందా ఎలా జరుగుతుందో చిన్న ట్రైలర్ తో స్టార్ట్ చేసేద్దాం... సువిశాల ప్రదేశం దేవుడి మాన్యం... అయినా మాకేంటి, అంతా శూన్యం... ఒకే ఒక్క డోర్ నెంబర్ మార్చితే... రిజిస్ట్రేషన్లు చక చక జరిగిపోతాయి... నోట్ల కట్టలు టపా.. టపా...! రాలిపోతూ... ఉంటాయి..! ఇంచు మించూ అలాగే జరిగింది... 1996 లో భారతీయుడు సినిమా ను తలపిస్తూ... మన రాజుగాడి కథలు జరిగాయి... ఈ ఎపిసోడ్ –5లో పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ తాళ్ళముదునూరు ఏరియాలోని స్థలం దస్తావేజు నెం. 4082/2014లో డోరు నెంబరు 10–30–42 గల చదరపు గజాలు 210.21 ( శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ అనగా ఎండోమెంటు వారి స్థలం) ప్రభుత్వ పరిధిలో ఉన్న ఆ స్థలం సదరు లింకు డాక్యుమెంటు దస్తా వేజు నెం.4082/2014 గా రిజిస్ట్రేషన్ అయిన డోర్ నెంబర్ 10–30–42, ఈ డోర్ నెంబరు గవర్నమెంటు పరిధిలో గల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయకూడదని, గవర్నమెంటు వారి అదేశాలు పక్కాగా ఉన్నా... మన రాజుగాడు వాడిచేతివాటంతో ప్రభుత్వ ఆదేశాలు బుట్ట దాఖాలు అయ్యాయి... ఇంకేముంది... ఆ దేవుడి మాన్యం... ఒ ప్రయివేట్ వ్యక్తికి దారదత్తం చేసేసారు. గురువు చైన్ స్మోకర్ అండతో.. సదరు రైటర్ వద్ద పెద్ద మొత్తంలో సొమ్ములు దండుకొని సదరు దఖలు డాక్యుమెంటులో అనగా... దస్తావేజు నెంబర్లు 14343/2023, 14344/2023 లో చదరపు గజములు 105.11, 105.10లు మొత్తం గజములు 210.21, మన రాజుగాడు పేపర్లు మార్చి అందులో డోరు నెంబరు మార్చి, కొత్త డోరు నెంబరు 10–30–43 నెంబరు యాడ్ చేసి, సదరు రైటర్ కు ఉపయోగపడి వాడి వద్ద నుండి లక్షల్లో సోమ్ములు దండుకొని రిజిస్ట్రేషన్ చేయడం కరెక్టా.. కదా.. అన్నది కూడా జిల్లా రిజిస్ట్రార్ చెక్ చేయలేదంటూరా ఇంతవరకు...? ఇప్పటికైనా మించిపోయింది ఏమీ లేదు... ఇప్పుడైనా...సదరు దస్తావేజు నెంబర్లు చెకింగ్ చేస్తే అందరి బాగోతాలు బయట పడతాయి...! అంతే కాకుండా అనంతపల్లి సబ్ రిజిస్ట్రార్ పరిధిలో గల నల్లజర్ల మండలంలో, ఒక గ్రామంలో పదుల ఎకరాలు తాడేపల్లిగూడెం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్‌లో మన రాజుగాడి గురువు చైన్ స్మోకర్ ఆధ్వర్యంలో వారి టీమ్ చేసిన దందాలు మన రాజుగాడి అడ్డాలో ఏలా చేసారో...

విత్

ప్రూఫ్స్‌తో నెక్స్ట్ ఏపిసోడ్‌లో...

రింగ్ మాస్టార్ (చైన్ స్మోకర్) ఎపిసోడ్ -6 లో

## సీఎం చంద్రబాబు గారూ...

### గ్రూప్-1 ప్రిలిమ్స్ అభ్యర్థుల తరపున మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాం

**పెన్ పవర్ డెస్క్:**డిప్యూటీ డీఈవో, గ్రూప్–2 పోస్టుల ఎంపికలో అనుసరించిన 1:100 నిష్పత్తి విధానాన్నే గ్రూప్–1 మెయిన్స్ కు సైతం పరిగణనలోకి తీసుకోవాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఏపీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబును ఉద్దేశించి ట్వీట్ చేశారు.

“సీఎం చంద్రబాబు గారూ... గ్రూప్–1 ప్రిలిమ్స్ రాసిన అభ్యర్థుల పక్షాన మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాం. గ్రూప్–1 మెయిన్స్ లోనూ 1:100 నిష్పత్తిలో అభ్యర్థుల ఎంపిక చేపట్టాలని కోరుతున్నాం.

గ్రూప్–2, గ్రూప్–1 పరీక్షలకు మధ్య సమయం తక్కువగా ఉండడం, కేవలం మూడు వారాల వ్యవధిలోనే రెండు పరీక్షలు నిర్వహించడం, గ్రూప్–1 సిలబస్ ను రివిజన్ చేయలేకపోవడం, కొత్త సిలబస్ అని చెప్పి పాత సిలబస్ లోనే ప్రిలిమ్స్ పరీక్షలు పెట్టడం వంటి కారణాలతో నష్టపోయామని అభ్యర్థులు తీవ్ర మనోవేదనకు

గురవుతున్నారు. ఇది అభ్యర్థుల జీవితాలకు సంబంధించిన అంశం... కాబట్టి దీనిపై వెంటనే సాధ్యాసాధ్యాలు పరిశీలించి న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన కోరుతున్నాం” అని షర్మిల తన లేఖలో పేర్కొన్నారు. గ్రూప్–1 అభ్యర్థులు తనకు రాసిన లేఖను కూడా షర్మిల పంచుకున్నారు.

## జార్ఖండ్ రాజకీయాల్లో ట్విస్ట్ ..బీజేపీలోకి మాజీ సీఎం చంపై సోరెన్

- మొదటి పేజీ తరువాయి

కాగా జార?ండ్ సీఎం హేమంత్ సోరెన్ ఇటీవల జైలుకు వెళ్లినప్పుడు సీఎం బాధ్యతలు చంపై చూసుకున్న విషయం తెలిసిందే. నేను పార్టీ మారడం లేదు వ్యక్తిగత పనికోసమే హస్తినకు వచ్చా: చంపై సోరెన్ తాను బీజేపీలో చేరుతున్నట్లు వస్తున్న వా ర్తలను జార?ండ్ మాజీ సీఎం, జేఎంఎం సీనియర్ ఎమ్మెల్యే చంపై సోరెన్ కొట్టిపారే శారు. తాను ఢిల్లీలో ఎవర్నీ కలవలేదన్నా రు. వ్యక్తిగత పనితో పాటు తన పిల్లలను కలిసేందుకే ఢిల్లీకి వచ్చానన్నారు. ప్రస్తు తం ఎక్కడ ఉన్నానో జీవితాంతం అక్కడే ఉంటానంటూ పార్టీని ఉద్దేశిస్తూ వ్యాఖ్యా నించారు.

## కోల్ కతా హత్యాచార ఘటనను సుమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు

**పెన్ పవర్ డెస్క్:**కోల్ కతాలోని ఆర్జీ కర్ వైద్య కళాశాల ఆసుపత్రిలో నైట్ డ్యూటీలో ఉన్న ట్రెయినీ డాక్టర్ పై హత్యాచారం ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. కాగా, ఘటనను సుప్రీంకోర్టు సుమోటోగా విచారణకు స్వీకరించింది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టులో సోమవారం నాడు విచారణ జరగనుంది. సీజేఐ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనం విచారణ జరపనుందని సుప్రీంకోర్టు వెబ్ సైట్ లో పేర్కొన్నారు. ఈ బెంచ్ లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ తో పాటు, జస్టిస్ జేబీ పార్ధీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా కూడా ఉన్నారు.

కాగా, కోల్ కతా హత్యాచార ఘటనను సుమోటోగా విచారణకు స్వీకరించాలంటూ సీజేఐ డీవై చంద్రచూడ్ ను ఉద్దేశించి మోనికా సింగ్ అనే వైద్యురాలు ఓ లేఖలో విజ్ఞప్తి చేశారు. తక్షణమే నిష్పాక్షిక దర్యాప్తు జరిగేలా ఆదేశాలు జారీ చేయాలని ఆమె అత్యున్నత న్యాయస్థానాన్ని కోరారు.

## డాక్టర్లు నిరసన తెలపడం సబబే... కానీ డ్యూటీకి ప్రాధాన్యత ఇవ్వాలి

- మొదటి పేజీ తరువాయి

నిరసనలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో, తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. కోల్ కతా హత్యాచార ఘటన దారుణం అని, సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునే ఘటన అని పేర్కొన్నారు. మృతురాలి కుటుంబానికి న్యాయం జరగాలని, నిందితులకు కఠినశిక్ష పడాలని అన్నారు. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా డాక్టర్లు చేపట్టిన నిరసనలు సబబే అని మంత్రి పొన్నం ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. అయితే, విధి నిర్వహణకు కూడా డాక్టర్లు ప్రాధాన్యత ఇవ్వాలని, విధుల్లో ఉంటూనే నిరసనలు తెలపాలని విజ్ఞప్తి చేశారు. అవుట్ పేషెంట్ సేవలు (ఓపీ), ఎమర్జెన్సీ

సేవలు నిలిపివేయడం వల్ల రోగులు చాలా ఇబ్బంది పడతారని వివరించారు. వైద్యులపై దాడి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని గతంలో కాంగ్రెస్ పార్టీ చట్టం తీసుకువచ్చిందని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## దగ్ధమైన పోలవరం ప్రాజెక్టు ఫైళ్లను పరిశీలించిన మంత్రి దుర్గేశ్... ఆర్డీవో తీరుపై ఆగ్రహం

ధవళేశ్వరంలోని పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేషన్ కార్యాలయం వద్ద ఫైళ్లు తగలబెట్టిన ఘటన రాష్ట్రంలో కలకలం రేపింది. ఈ నేపథ్యంలో, మంత్రి కందుల దుర్గేశ్ ఇవాళ పోలవరం ప్రాజెక్టు కార్యాలయాన్ని సందర్శించారు. దగ్ధమైన ఫైళ్లను పరిశీలించారు. సిబ్బంది బాధ్యతారాహిత్యంతో వ్యవహరించారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాదు, కాలిపోయిన ఫైళ్లను జిరాక్స్ కాపీలు అంటూ ఆర్డీవో శివజ్యోతి ప్రకటించడంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేశ్ మాట్లాడుతూ, బాధ్యులైన సిబ్బందిని రక్షించే ప్రయత్నం చేయవద్దని ఉద్ఘాటించారు. బాధ్యులపై కఠిన చర్యలకు వెనుకాడబోము అని స్పష్టం చేశారు. ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణ జరపాలని జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించారు.కాగా, పోలవరం ప్రాజెక్టు కార్యాలయాన్ని జాయింట్ కలెక్టర్ చిన్నరాముడు, ఎస్పీ నరసింహ కిశోర్ కూడా సందర్శించారు. తగలబడిన ఫైళ్లను పరిశీలించారు. సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. జేసీ చిన్నరాముడు మాట్లాడుతూ... ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## నేడు తిరుపతి శ్రీ సిటీలో సీఎం చంద్రబాబు పర్యటన

**పెన్ పవర్ డెస్క్:**ఏపీ సీఎం చంద్రబాబు రేపు (ఆగస్టు 19) తిరుపతి శ్రీ సిటీలో పర్యటించనున్నారు. శ్రీ సిటీలోని పలు ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. శ్రీ సిటీలో 15 సంస్థల కార్యకలాపాలు ప్రారంభించనున్నారు. మరో 7 సంస్థలకు శంకుస్థాపన చేయనున్నారు. ఆయా సంస్థల ద్వారా రూ.900 కోట్ల పెట్టుబడితో 2,740 మందికి ఉపాధి లభించనుంది. మరో 1,213 కోట్ల పెట్టుబడికి ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకోనుంది. రేపటి పర్యటనలో భాగంగా సీఎం చంద్రబాబు శ్రీ సిటీ బిజినెస్ సెంటర్ లో పలు కంపెనీల సీఈవోలతో సమావేశం కానున్నారు.

కాగా, చంద్రబాబు రేపు ఉమ్మడి నెల్లూరు జిల్లాలోనూ పర్యటించనున్నారు. ఇక్కడి సోమశిల ప్రాజెక్టును సందర్శించనున్నారు. సోమశిలలో వరదలకు దెబ్బతిన్న కట్ట పనులను పరిశీలించనున్నారు.

## హైదరాబాద్ లో పబ్ లపై పోలీస్ రైడ్స్.. 50 మంది అరెస్టు

- మొదటి పేజీ తరువాయి

స్పాట్ డ్రగ్ టెస్టుల ద్వారా అనుమానితులను పరీక్షించారు. సుమారు 50 మంది అనుమానితులలో డ్రగ్స్ ఆనవాళ్లు ఉన్నట్లు తేలడంతో వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పబ్ యజమానులకు అధికారులు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు. పబ్ కు వచ్చే కస్టమర్లను క్షుణ్ణంగా తనిఖీ చేశాకే లోపలికి అనుమతించాలని సూచించారు. అదేవిధంగా, పబ్ యాజమాన్యం కానీ, పబ్ లో పనిచేసేవాళ్లు కానీ.. ఎవరైనా డ్రగ్ సంబంధిత నేరాలకు పాల్పడితే పబ్ లైసెన్స్ రద్దు చేస్తామని పోలీసులు హెచ్చరించారు.

## కమలా హారిస్ కంటే నేనే అందంగా ఉంటా

- మొదటి పేజీ తరువాయి

అదే కోరుకుంటున్న. చూడటానికి కమల కంటే నేను చాలా బాగుంటాను. ఆమెతోపోల్చితే.. నేను మంచిగా ఉంటానని భావిస్తున్న. తెలివితేటలు గల వ్యక్తిగా కనిపిస్తాను. ఆమె ఏ విష యాన్నైనా చెత్తగా చెబుతారు. మాటల్లోనే అబద్ధాలు దొరికిపోతాయి. టైమ్ మ్యాగజైన్ వద్ద కమలా హారిస్ ఫొటోలే లేవు’ అని ట్రంప్ ఎద్దేవా చేశారు.

## ఏపీకి ‘గ్రీన్ ఎనర్జీ చాంపియన్’ అవార్డు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ‘గ్రీన్ ఎనర్జీ చాంపియన్’ అవార్డు లభించింది. ఇండియన్ విండ్ పవర్ అసోసియేషన్ 2023–24 సంవత్సరానికి గ్రీన్ ఎనర్జీ చాంపియన్ గా ఏపీని ప్రకటించింది. తమిళనాడులోని కోయంబత్తూరులో నిర్వహించిన సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీ, సీఈవో ఎం. కమలాకర్ బాబు కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ సంయుక్త కార్యదర్శి లలిత్ బోరా నుంచి అవార్డు స్వీకరించారు. ఈ అవార్డు కోసం మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక వంటి రాష్ట్రాలు పోటీ పడినా, ఏపీ వాటిని అధిగమించింది.కాగా, అవార్డు అందుకున్న సందర్భంగా కమలాకర్ బాబు మాట్లాడుతూ... ఈ అవార్డు ఏపీకి దక్కిందంటే ఆ ఘనత సీఎం చంద్రబాబుదేనని తెలిపారు. గతంలో 2014–19 మధ్య కాలంలో పునరుత్పాదక ఇంధన రంగంలో చేసిన కృషి ఇప్పుడు అవార్డు రావడానికి కారణమైందని వివరించారు.

## టీటీడీలో రూ.100 కోట్ల అవినీతి: చింతా మోహన్

తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ)లో వైసీపీ పాలనలో పలు అక్రమాలు, అవినీతి చోటుచేసుకున్నాయని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ ఆరోపించారు. భక్తులు శ్రీవారి హుండీలలో వేసిన సొమ్మును అపవిత్రం చేశారని మండిపడ్డారు. టీటీడీ సొమ్మును ప్రైవేటు వ్యక్తుల పరం చేశారని విమర్శించారు. ఆరు నెలల కిందట టీటీడీలో రూ.100 కోట్లు చేతులు మారాయని చింతా మోహన్ చెప్పారు. సత్రాల నిర్మాణం కోసం రూ.1200 కోట్లతో ప్రైవేటు సంస్థకు కాంట్రాక్టు కట్టబెట్టారని గుర్తుచేశారు. అదేవిధంగా, తిరుపతిలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంపైనా ఆయన సందేహాలు వ్యక్తం చేశారు. వరుస ఘటనలు, కాంట్రాక్టు విషయంలో వస్తున్న ఆరోపణలపై టీటీడీ ఈవో విచారణ జరిపించాలని చింతా మోహన్ డిమాండ్ చేశారు.

# కోల్‌కతా ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటన.. వివాదంలో సౌరభ్ గంగూలీ

కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం- హత్య ఘటనను ఖండిస్తూ భారత మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ చేసిన వ్యాఖ్యలు విమర్శలకు దారితీశాయి. దాంతో, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు మరోసారి వివరణ ఇచ్చారు. తన మాటలు వక్రీకరించారన్న భారత మాజీ సారథి.. నేరస్థుడికి కఠిన శిక్ష పడాలని కోరారు. అసలు గంగూలీ ఏమన్నారు..? ఎందుకు విమర్శలకు దారి తీశాయి..? అనేది తెలుసుకుందాం..

**ఇది ఒక సంఘటన మాత్రమే**

ఆగస్టు 9న ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీలో ట్రైనీ డాక్టర్‌పై అత్యాచారం- హత్య జరిగింది. ఈ ఘటనపై గతవారం గంగూలీ స్పందిస్తూ.. "ఇది చాలా దురదృష్టకర ఘటన. దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలి. మహిళల భద్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం అవసరం. అయితే ఈ ఒక్క ఘటనతో రాష్ట్రంలో భద్రతా సమస్యలను అంచనా వేయడం సరికాదని భావిస్తున్నా.. ఇది ఒక సంఘటన మాత్రమే. ఇటువంటి ప్రమాదాలు దేశంలోని అన్ని ప్రాంతాల్లో జరుగుతాయి.." అని వ్యాఖ్యానించారు.గంగూలీ చేసిన ఈ వ్యాఖ్యల పట్ల బెంగాలీ నటి శ్రీలేఖ మిత్రా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక క్రికెటర్ అయ్యుండి ఇలా మాట్లాడటం ఏంటని గంగూలీపై ఆమె మండిపడ్డారు. మహిళను అత్యంత పాశవిషంగా హత్యాచారం చేసి చంపితే.. బాధ్యత గల మనిషి కేవలం ఒక సంఘటనగా పేర్కొనడం బాధాకర విషయమని ఆమె చెప్పుకొచ్చారు. "మిమ్మల్ని పీఠంపై కూర్చోబెట్టి, ఓ క్రికెటర్‌గా మిమ్మల్ని



మహారాజాగా పిలుచుకున్నందుకు మాకు బుద్ధి వచ్చేలా మాట్లాడారు. ఉన్మాది అత్యంత పాశవికంగా ఓ మహిళను చెడిస్తే, సాధారణ సంఘటనగా చెప్పడానకి మీకు నోరు ఎలా వచ్చింది?.." అని శ్రీలేఖ మండిపడింది.

**తప్పుగా అర్థం చేసుకున్నారు..**

తన వ్యాఖ్యలపై విమర్శలు రావడంతో గంగూలీ మరోసారి స్పందించారు. తన వ్యాఖ్యలను కొందరు తప్పుగా అర్థం చేసుకుంటే, మరికొందరు వక్రీకరించారని గంగూలీ అన్నారు. ఏదేమైనా జరిగిన ఘటన భయంకరమన్న మాజీ క్రికెటర్.. నేరస్థులకు కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అలా శిక్షించినప్పుడే, భవిష్యత్తులో ఇంకెవరైనా ఇలాంటి దారుణానికి పాల్పడే సాహసం చేయరని గంగూలీ అన్నారు.

# రాఖీ పండుగ 2024: అక్కా.. చెల్లెళ్లకు ఇలాంటి గిఫ్ట్స్ ఇవ్వొద్దు..

మన తెలుగు రాష్ట్రాల్లో మహిళలను మహాలక్ష్మిగా భావిస్తారు. అలాంటి అక్కాచెల్లెళ్లు.. అన్నా తమ్ముళ్లకు రాఖీ కడతారు. అప్పుడు సోదరీ మణులకు కొన్ని బహుమతులు ఇస్తుంటారు. కాని కొన్ని రకాల గిఫ్ట్స్ ఇస్తే.. అశుభకరంగా పరిగణిస్తారని పండితులు చెబుతున్నారు. పొరపాటున మీరు ఇలాంటి బహుమతులిస్తే మీ సంబంధాలలో గ్యాప్ పెరిగే అవకాశం ఉందంటున్నారు. ఎలాంటి గిఫ్ట్స్ ఇవ్వకూడదో ఇప్పుడు తెలుసుకుందాం. . .

హిందూ మత విశ్వాసాల ప్రకారం, నలుపు రంగును అశుభకరమైనదిగా పరిగణిస్తారు. ఈ రంగుపై శని దేవుని ప్రభావం ఎక్కువగా ఉంటుందని నమ్ముతారు. అందుకే తమ సోదరి భవిష్యత్తు మేలు కోరుకునే సోదరులంతా నలుపు రంగులో ఉండే ఎలాంటి వస్తువులను రాఖీ పండుగ రోజున బహుమతిగా ఇవ్వకండి. ముఖ్యంగా బ్లాక్ కలర్ డ్రస్సులను అస్సలు ఇవ్వొద్దు.. ఇంకా రాఖీ పండుగ వంటి పవిత్రమైన రోజున మీ తోబుట్టువులకు పాదరక్షలను బహుమతిగా ఇవ్వకూడదు.

**స్మార్ట్‌వాచ్ ఇవ్వకండి..**

రాఖీ పండుగ వేళ చాలా మంది తమ సోదరీమణులకు సమయం విలువ తెలియాలని, అది ఉంటే తమను కలకాలం గుర్తు పెట్టుకుంటారని భావించి గడియారాలను బహుమతిగా ఇస్తుంటారు. అందులోనూ ప్రస్తుతం స్మార్ట్ వాచెస్ లో అనేక ఫీచర్లు కూడా ఉన్నాయి. దీంతో చాలా మంది వీటిని ఇవ్వడానికే ఆసక్తి చూపుతున్నారు. అయితే శాస్త్రాల ప్రకారం, అలాంటి వాటిని ఇవ్వడం వల్ల మీ బంధంపై ప్రభావం పడుతుందట. కాబట్టి మీ సోదరీమణులకు వాచ్ లేదా స్మార్ట్ వాచెస్ వంటి వాటిని ఇవ్వకండి.

**మిర్రర్‌తో ప్రతికూల ప్రభావం..**

రాఖీ పండుగ సందర్భంగా మీ సోదరికి అద్దాన్ని ఎప్పటికీ బహుమతిగా ఇవ్వకూడదు. మీరు ఎవరికైనా అద్దాన్ని బహుమతిగా



ఇచ్చినప్పుడు, వారు అందులో తమ ముఖాన్ని చూస్తారు. ఈ కారణంగా వాస్తు దోషం ఏర్పడుతుంది. దీంతో అద్దం బహుమతిగా ఇచ్చిన వ్యక్తి మనసులో ప్రతికూల భావోద్వేగాలు రావడం ప్రారంభమవుతాయని నమ్ముతారు. దీంతో లోపాలు పెరిగే అవకాశం ఉంది.

**వీటిని ఇవ్వొద్దు..**

వాస్తు శాస్త్రం ప్రకారం, మీరు ఎవరికైనా రుమాలు లేదా కండువా బహుమతిగా ఇస్తే, ఏరి కోరి కష్టాలు కొనితెచ్చుకున్నట్టే. అంతేకాదు వారిపై అదనపు భారం కూడా పెరుగుతుంది. అందుకే రక్షా బంధన్ పండుగ వేళ రుమాలు లేదా కండువా వంటి వాటిని బహుమతిగా ఇవ్వకండి.

**పాటించాల్సిన నియమాలు.**

రక్షా బంధన్ రోజున అన్నదమ్ములు అస్సలు గొడవ పడకూడదు.

పౌర్ణమి రోజున భద్ర కాలంలో రాఖీ కట్టకూడదు.

పౌర్ణమి వేళ భద్ర కాలంలో ఎలాంటి శుభ కార్యాలను నిర్వహించరాదు.


ఈ పవిత్రమైన రోజున సోదరీమణులను ఏ విధంగాను బాధించొద్దు.

రాఖీ కట్టే వేళ తన ముఖం దక్షిణం వైపున అస్సలు ఉండకుండా చూసుకోవాలి.

మీ సోదరికి పదునైన వస్తువులు బహుమతులుగా ఇవ్వొద్దు.

విరిగిన అక్షింతలు(బియ్యం) లేకుండా చూసుకోవాలి. నలుపు రంగును వాడకండి.

# ప్రియురాలితో జల్సాల కోసం.. పని చేస్తున్న సంస్థకే కన్నం వేసిన ఉద్యోగి




ప్రియురాలి మోజులో పనిచేస్తున్న సంస్థకే కన్నం వేశాడు సాయిలక్ష్మణ్ అనే వ్యక్తి. బషీర్ బాగ్ చంద్రనగర్ కు చెందిన మర్రి సాయిలక్ష్మణ్.. 8 ఏండ్లుగా హైదరాబాద్ బషీర్ బాగ్ లోని శ్రీ సిద్ధివినాయక్ జ్యువెలర్స్ అండ్ ఎక్స్ పోర్ట్స్ కంపెనీలో స్టాక్ ఇంచార్జ్ గా పనిచేస్తున్నాడు. అయితే 2 నెలల నుంచి సాయిలక్ష్మణ్ డ్యూటీకి రాకపోవడంతో యజమానికి అనుమానం వచ్చి ఆడిట్ నిర్వహించారు. అందులో 28 తులాల బంగారం మిస్సింగ్ అయినట్లు గుర్తించారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో లక్ష్మణ్ ను విచారించారు సుల్తాన్ బజార్ పోలీసులు. విచారణలో తానే దొంగతనానికి పాల్పడినట్లు వెల్లడించాడు లక్ష్మణ్. దొంగిలించిన బంగారాన్ని విక్రయిస్తూ.. తన లవర్ తో దేవస్థానాలు తిరిగినట్లు చెప్పాడు. నిందితుని నుంచి 3 తులాల బంగారంతో పాటు మణప్పురంలో తాకట్టుపెట్టిన డైమండ్ నెక్లెస్ ను రికవరీ చేసినట్లు తెలిపారు సుల్తాన్ బజార్ ఏసీపీ శంకర్.

# అయ్యోబిడ్డా..ఈ పరిస్థితి ఏ బిడ్డకు రాకూడదు.. తల్లి అంత్యక్రియల కోసం చిన్నారి భిక్షాటన




అయ్యోబిడ్డా..ఈ పరిస్థితి ఏ బిడ్డకు రాకూడదు..పట్టుమని పదేళ్లు కూడా లేవు.. కాలం కాటేసింది.. ఆరునెలల క్రితం తండ్రి.. ఇప్పుడు తల్లి.. ఆచిన్నారిని అనాథను చేసి అనంతలోకాలకు వెళ్లిపోయారు.. అమ్మనాన్నల ఒడిలో అల్లారుముద్దుగా పెరగాల్సిన పసితనం.. కాలం తల్లిని కబలిస్తే..అంత్యక్రియలకోసం ఆ చిన్నారి జోలె పట్టింది.. ఈ వార్త విన్న ప్రతి ఒక్కరినీ కంటనీరు పెట్టిస్తున్న హృదయ విదారక ఘటన నిర్మల్ జిల్లాలో జరిగింది.


తల్లి అంత్యక్రియలకు డబ్బులు లేక ఓ చిన్నారి భిక్షాటన చేసిన ఘటన హృదయాలను కలచివేస్తోంది. తానూర్ మండలం బెళ్తరోడాకు చెందిన గంగామణి (36) కూలిపనులు చేసుకుంటూ.. కూతురు దుర్గను పోషిస్తోంది. కొన్ని రోజుల క్రితం భర్త మృతి చెందాడు. ఈ క్రమంలోనే తీవ్ర మనస్తాపం చెందిన గంగామణికి ఆర్థిక ఇబ్బందులు కూడా తోడవడంతో ఉరి వేసుకుని చనిపోయింది.. ఇంట్లో డబ్బులు లేకపోవడం, తల్లి అంత్యక్రియలు ఎలా చేయాలో తెలియక చిన్నారి దుర్గ.. తన ఇంటి ముందు ఓ గుడ్డ వేసుకుని అంత్యక్రియలకు సాయం చేయాలని అక్కడున్న వారిని వేడుకుంది.బంధువులు ఉన్నా ఆర్థికంగా ఎలాంటి సాయం చేయకపోవడంతో చిన్నారి దుర్గ తప్పని పరిస్థితుల్లో భిక్షాటన చేసింది. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో దాతలు స్పందించి సహాయం అందిస్తున్నారు. అటు తల్లి అంత్యక్రియలకు డబ్బులు లేని దుస్థితిలో సాయం చేయాలన్న అనాథ చిన్నారి విజ్ఞప్తికి గ్రామస్తులు తోచిన సాయం చేస్తున్నారు. కాగా ఈ ఘటన స్థానికులను కలచివేసింది. కాగా గంగామణి ఆత్మహత్య చేసుకోవడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

# ఈడీ సంచలన విషయాలు బ్యాంక్ లోన్స్ పేరుతో రూ.65వేల కోట్లు కొట్టేశారు




గత కొంతకాలంగా ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అక్రమాస్తులు సంపాధిస్తున్న వారిపై నిఘా పెట్టింది. ఈ క్రమంలోనే తరుచూ అనుమానస్తులపై రైడ్స్ చేయడం, లెక్కలు చూపని డబ్బును సీజ్ చేయడం జరుగుతుంది. బ్యాంక్ లోన్స్ పేరుతో బ్యాంకులను మోసం చేసి ఇప్పటి వరకు రూ.65,279 కోట్లు కొట్టేశారని %జుణ% మీడియాకు వెల్లడించింది. గత కొన్ని సంవత్సరాలుగా వీటిపైనా1,160 మనీ లాండరింగ్ కేసులు బ్యాంక్ లోన్ ఫ్రాడ్స్ చేసినవే ఉన్నాయని %జుణ% వివరించింది. ఆయా కేసుల్లో 174 మందిని అరెస్ట్ చేశారట. బ్యాంకులను మోసం చేసి సంపాధించిన రూ.65,279 కోట్లను ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ స్వాధీనం చేసుకుంది. దాదాపు రూ.15,185 కోట్లు ఇప్పటికే రుణాలిచ్చిన బ్యాంకులకు తిరిగి ఇచ్చేసింది ఈడీ. ఆర్థిక నేరాలకు పాల్పడి పారిపోయిన వారికి సంబంధించి రూ.725 కోట్లు జప్తు చేయబడ్డాయని ఈడీ తెలిపింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) కింద వచ్చే కేసుల కోసం ఏర్పాటు చేసిన కోర్టు ముందు ఇప్పటికీ 473 ప్రొవిజనల్ అర్డర్స్, 314 ప్రాసిక్యూషన్ కంప్లైయింట్స్(చార్జిషీట్లు దాఖలు చేసి) ఉన్నాయని ఈడీ వెల్లడించింది. కొన్ని కేసుల్లో ట్రయల్స్ అయిపోయి ఎనిమిది మంది నిందితులు దోషులుగా నిర్ధారించబడ్డారు. సుమారు రూ.15,295 కోట్లు జప్తు చేశారు.

# బెంగాల్ ఘటన మరవకముందే .. బెంగళూరులో లిఫ్ట్ అడిగిన యువతిపై అత్యాచారం



పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్ కతాలో లేడీ డాక్టర్ రేప్ , మర్డర్ ఘటన మరవకముదే కర్నాటక రాజధాని బెంగళూరులో మరో దారుణం జరిగింది. లిఫ్ట్ అడిగిన యువతి పై అత్యాచారానికి పాల్పడ్డాడు ఓ బైకర్. రమంగళలో గెట్ టు గెదర్ కు హాజరైన యువతి...హెబ్బగోడిలోని ఇంటికి వెళ్తుండగా ఘటన జరిగిందని పోలీసులు తెలిపారు. పోలీసులు ఇప్పటికే ఓ అనుమానితున్ని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. కేసు దర్యాప్తు కోసం ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు పోలీసులు.

# నిలకడగానే గాయని పి.సుశీల ఆరోగ్యం



ప్రముఖ గాయని పి.సుశీల అస్వస్థతకు గురయ్యారు. చికిత్సకోసం ఆమెను చెన్నైలోని కావేరి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యు లు తెలిపారు. గత కొంత కాలంగా సుశీల అనారోగ్యంతో బాధపడుతున్న పి.సుశీల..శనివారం ఆగస్టు 17, 2024న కడుపునొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. గానకోకిల పి. సుశీల త్వరగా కోలుకోవాలని ఆమె అభిమానులు, శ్రేయోభిలాషులు ప్రార్థనలు నిర్వహించారు.

ఆంధ్రప్రదేశ్ లోని విజయనగరానికి చెందిన పి. సుశీల 1950 నుంచి 1990 వరకు దక్షిణ భారతదేశంలో అత్యంత విజయవంతమైన నేపథ్య గాయకురాలిగా ఎదిగారు. భారతీయ సినిమారంగతో సంబంధం ఉన్న ప్లేబ్యాక్ సింగర్. ఐదు జాతీయ పురస్కారాలు, పలు ప్రాంతీయ పురస్కారాలు అందుకున్న సుశీల.. ఆమె గాత్రమాధుర్యంతో 50 సంవత్సరాల పైబడి సాగిన సినీ జీవితంలో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ, హిందీ, బెంగాలీ, ఒరియా, సంస్కృతం, తుళు, బడుగ, సింహాళ భాషలలో 50 వేలకు పైగా గీతాలు పాడారు పి. సుశీల.

# హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం.. రాబోయే రెండు గంటల్లో భారీ వర్షం



గత మూడు రోజులుగా హైదరాబాద్ నగరాన్ని వాన వదలడం లేదు.. ఉదయం నుంచి మధ్యాహ్నంవరకు ఎండ దంచికొడుతోంది. సాయంత్రానికల్లా ఒక్కసారిగా వాతావరణ మారిపోతుంది. సాయంత్రం 4 గంటల దాటిందంటే.. ఒక్కసారిగా మేఘాలు కమ్ముకొని వర్షం పడుతోంది. దివారం మధ్యాహ్నం హైదరాబాద్ సిటీలో పలు చోట్లు వాన పడుతోంది. పాతబస్తీలోని బండ్లగూడ, చాంద్రాయణగుట్ట, ఛత్రినాక, శాలిబండ, ఫలక్ నుమా, కాంచన్ బాగ్, సంతోష్ నగర్ ప్రాంతాల్లో వర్షం పడింది. మెహదీపట్నం, మాసబ్ ట్యాంక్ ప్రాంతాల్లో కూడా వర్షం పడుతోంది. మధ్యాహ్నం తర్వాత ఒక్కసారిగా సిటీలో వాతావరణ మారిపోయింది. అప్పటివరకు ఎండ కాచి.. ఆతర్వాత వాతావరణం మేఘావృతం అయింది. రాబోయే రెండు గంటల్లో రాజేంద్రనగర్, చార్మినార్ కార్వాన్, మెహదీపట్నం, మలక్ పేట్, ఎల్బీ నగర్ పరిసర ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

# ఉత్కంఠ పోరులో దక్షిణాఫ్రికా విజయం..
# ఆరో స్థానానికి పాకిస్థాన్



కరేబియన్ గడ్డపై ఆతిథ్య వెస్టిండీస్‌తో జరిగిన రెండు మ్యాచ్ ల టెస్టుల సిరీస్‌ను దక్షిణాఫ్రికా 1-0 తేడాతో కైవసం చేసుకుంది. ఈ ఇరు జట్ల మధ్య తొలి టెస్టు డ్రాగా ముగియగా.. రెండో టెస్టులో సఫారీ జట్టు 40 పరుగుల తేడాతో విండీస్‌ను చిత్తు చేసింది.

**16 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం**

మొదటి ఇన్నింగ్స్?లో ఇరు జట్లు స్వల్ప స్కోరుకే ఆలౌట్ అయ్యాయి. టాస్ గెలిచి బ్యాటింగ్ చేపట్టిన దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 160 పరుగులకే ఆలౌట్ అయ్యింది. షమర్ జోసెఫ్ 5, జేడెన్ సీల్స్ 3 వికెట్లు పడగొట్టారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన విండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 144 పరుగులకే కుప్పకూలింది. జాసన్ హోల్డర్(54 నాటౌట్) ఒక్కడు ఒంటరి పోరాటం చెశాడు. దాంతో, సఫారీ జట్టుకు తొలి ఇన్నింగ్స్‌లో 16 ఆధిక్యం లభించింది.

**263 పరుగుల లక్ష్యం**

అనంతరం రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన ప్రొటీస్ 246 పరుగులకు ఆలౌట్ అయ్యింది. మర్కరమ్(51), వెర్రియెన్నే(59) హాఫ్ సెంచరీలు చేశారు. జేడెన్ సీల్స్ 6 వికెట్లు పడగొట్టాడు. 16 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని కలుపుకొని సఫారీ జట్టు.. విండీస్ ఎదుట 263 పరుగుల లక్ష్యాన్ని నిర్ధేశించింది.

**భయపెట్టిన మోతీ-డిసిల్వా**

లక్ష్య ఛేదనలో ఆతిథ్య జట్టు 222 పరుగులకే ఆలౌటైంది. 104 పరుగులకే 6 వికెట్లు కొల్పోయి ఓటమి దిశగా పయనిస్తున్న విండీస్‌ను గుడాకేష్ మోతీ(45), జాషువా డా సిల్వా(27) ఆదుకున్నారు. వీరిద్దరూ ఏడో వికెట్‌కు 74 పరుగులు జోడించారు. దాంతో, మ్యాచ్ ఉత్కంఠను తలపించింది. విజయం దిశగా సాగుతున్న విండీస్‌ను అంపైర్ నిర్ణయాలు దెబ్బతీశాయి. మోతీ, డిసిల్వాల ఎల్బీడబ్ల్యూల విషయంలో అంపైర్ నిర్ణయాలు ప్రొటీస్ జట్టుకు అనుకూలంగా మారడంతో.. కరేబియన్ సేనకు ఓటమి తప్పలేదు.

**సంక్షిప్త స్కోర్లు:**

దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్: 160/10
వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్: 144/10
దక్షిణాఫ్రికా రెండో ఇన్నింగ్స్: 246/10
వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్: 222/10

ఆరో స్థానానికి పాక్

ఈ విజయంతో దక్షిణాఫ్రికా వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ లో తన స్థానాన్ని మెరుగు పరుచుకుంది. పాకిస్తాన్‌ను ఆరో స్థానానికి నెట్టి ఐదో స్థానాన్ని ఆక్రమించింది. ప్రస్తుతం %ఔజ% పట్టికలో 68.51 విజయాల శాతంతో భారత్ అగ్రస్థానంలో ఉండగా..డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా( 62.50 విజయాల శాతం) రెండవ స్థానంలో ఉంది.

# అమ్మాయిల టీ20 వరల్డ్ కప్ మేం నిర్వహిస్తాం: జింబాబ్వే



హరారే: విమెన్స్ టీ20 వరల్డ్ కప్‌నకు ఆతిథ్యం ఇచ్చేందుకు జింబాబ్వే ముందుకొచ్చింది. అక్టోబర్ 3 నుంచి బంగ్లాదేశ్‌లో వరల్డ్ కప్ జరగాల్సి ఉండగా.. ఆ దేశంలో రాజకీయ అనిశ్చితి కారణంగా టోర్నీని మరో చోటుకు తరలించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ మెగా ఈవెంట్‌ను నిర్వహించేందుకు బీసీసీఐ నిరాకరించింది. దాంతో యూఏఈలో నిర్వహించాలని ఐసీసీ భావిస్తుండగా.. తాజాగా జింబాబ్వే రేసులోకి వచ్చింది. ఈ నెల 20న జరిగే సమావేశంలో ఐసీసీ బోర్డు వేదికను ఖరారు చేసే అవకాశం ఉంది.

కాగా, 2018, 2023లో వన్డే వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌ను విజయవంతంగా నిర్వహించిన జింబాబ్వే.. ఈ టోర్నీకి ఆతిథ్యం ఇచ్చి మెగా ఈవెంట్లకు తమ దేశాన్ని వేదికగా మార్చాలని ఆలోచిస్తోంది. 2003లో సౌతాఫ్రికా, కెన్యాతో కలిసి వన్డే వరల్డ్ కప్‌నకు ఆతిథ్యం ఇచ్చింది. ఈ టోర్నీతో సహా విమెన్స్ వరల్డ్ కప్‌లో జింబాబ్వే పోటీ పడలేదు. అయినా మెగా ఈవెంట్‌కు తటస్థ వేదికగా ఉండాలని కోరుకుంటోంది. కొత్త ఫ్లడ్‌లైట్స్ ఏర్పాటు చేసిన హరారే స్పోర్ట్స్ క్లబ్, క్వీన్స్ స్పోర్ట్స్ క్లబ్ స్టేడియాలను టీ20 వరల్డ్ కప్ కోసం కేటాయించేందుకు జింబాబ్వే క్రికెట్ బోర్డు సిద్ధంగా ఉంది. అక్టోబర్‌లో ఆ దేశంలో వాతావరణం కూడా టోర్నీకి అనుకూలంగా ఉండనుంది. ఆ సమయంలో వేసవి మొదలవనుంది. వర్షం కురిసే అవకాశాలు చాలా తక్కువగా ఉండటం, యూఏఈతో పోలిస్తే నిర్వహణ ఖర్చు చాలా తక్కువ కావడం జింబాబ్వేకు కలిసి రానుంది.

# ధోనీ, విరాట్, రోహిత్ శర్మల కెప్టెన్సీలపై బుమ్రా ఆసక్తికర వ్యాఖ్యలు



భారత పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఎంత టాలెంట్ ఉన్న ఆటగాడో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అతడిని సద్వినియోగం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో బీసీసీఐ అతడిపై ఎక్కువ ఒత్తిడి పడకుండా చాలా తెలివిగా వ్యవహరిస్తోంది. సమయం చిక్కినప్పుడల్లా విశ్రాంతి ఇస్తోంది. జట్టు బౌలర్‌గా ఎంత ముఖ్యమైన ఆటగాడిగా మారిపోయాడో దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు. 2016లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన బుమ్రా అప్పటి నుంచి ఎంతో కీలకమైన బౌలర్‌గా ఎదిగాడు. నాడు మాజీ దిగ్గజం ఎంఎస్ ధోనీ సారధ్యంలో జట్టులోకి అరంగేట్రం చేసిన బుమ్రా.. కెప్టెన్‌గా 'మిస్టర్ కూల్' తనకు ఏవిధంగా సాయం చేశాడో బుమ్రా వెల్లడించాడు.

"ఎంఎస్ ధోనీ జట్టులో చోటు విషయంలో నాకు చాలా భద్రత కల్పించాడు. చాలా త్వరగా ఈ భరోసా ఇచ్చాడు. నాపై చాలా నమ్మకాన్ని ఉంచాడు. ధోనీ పెద్ద పెద్ద ప్రణాళికలను అంతగా నమ్మడు" అని బుమ్రా పేర్కొన్నాడు. ధోనీ తన కెప్టెన్సీని కోహ్లీకి.. విరాట్ నుంచి జట్టు పగ్గాలు రోహిత్ శర్మకు వెళ్లాయి. దీంతో వారి నాయకత్వంలో పనిచేయడంపై కూడా బుమ్రా మాట్లాడాడు. "విరాట్ కోహ్లీ హుషారుగా ఉండేవాడు. అంకితభావంతో ఉండేవాడు. కెప్టెన్‌గా ఆటగాళ్లను ఫిట్‌నెస్ పరంగా కోహ్లీ ప్రోత్సాహించాడు. ఫిట్‌నెస్ విషయంలో జట్టు తీరుని మార్చాడు. ప్రస్తుతం విరాట్ కెప్టెన్ కాదు. కానీ ఇప్పటికీ అతడు ఒక నాయకుడిగానే ఉన్నాడు. కెప్టెన్సీ ఒక బాధ్యతాయుతమైన పదవి మాత్రమే. కానీ 11 మంది ఆటగాళ్లు ఉంటేనే జట్టు ముందుకు నడుస్తుంది" అని బుమ్రా పేర్కొన్నాడు. ఈ మేరకు 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్'తో బుమ్రా మాట్లాడాడు. ఇక రోహిత్ శర్మ కెప్టెన్సీ గురించి మాట్లాడుతూ.. బ్యాట్స్‌మన్ అయినప్పటికీ బౌలర్ల పట్ల సానుభూతి చూపే అతికొద్ది మంది కెప్టెన్‌లలో రోహిత్ ఒకడని బుమ్రా మెచ్చుకున్నాడు. ఆటగాళ్ల భావోద్వేగాలను రోహిత్ అర్థం చేసుకుంటాడని, ఆటగాడు ఎలాంటి భావనలో ఉన్నాడనేది రోహిత్‌కు తెలుసునని, కఠినంగా ఉండడని, ఆటగాళ్లకి ఎల్లప్పుడూ ఫీడ్‌బ్యాక్ ఇవ్వడానికి సిద్ధంగా ఉంటాడని బుమ్రా అభిప్రాయపడ్డాడు.

కాగా జస్ప్రీత్ బుమ్రా ప్రస్తుతం టెస్ట్, వన్డే ఫార్మాట్‌లలో రోహిత్ శర్మ కెప్టెన్సీలో ఆడుతుండగా.. ఇక టీ20లలో సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ఆడుతున్నాడు. ఇక 2020లో ధోనీ తన అంతర్జాతీయ కెరీర్‌కు గుడ్‌బై చెప్పగా.. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఇద్దరూ ఈ ఏడాది జూన్ 29న టీ20 కెరియర్‌కు వీడ్కోలు పలికారు.

# వహ్ వాణీ..కపూర్ అందం మెరుపులా!







బాలీవుడ్ బ్యూటీ వాణీకపూర్ ఇన్ స్టాని హీటెక్కించడంలో తనదైన మార్క్ వేస్తుంది. ఎప్పటికప్పుడు సొగసైన ఫోటోలతో మంటలు రేపడం సొగసరి ప్రత్యేకత. అల్ట్రా మోడ్రన్ దుస్తుల్లోనూ అగ్గిరాజేస్తుంది. మార్కెట్ లో న్యూ ట్రెండ్స్ ని పరిచయం చేయడంలోనూ ముందుంటుంది. బాలీవుడ్ భామలందరి కంటే వాణీ కపూర్ ఆ లిస్ట్ లో ముందు వరుసలో ఉందంటే? అతిశయోక్తి కాదు.

ఎప్పటికప్పుడు వాణీలో వేడిని ఆవిష్కరిస్తూ ఇన్ స్టా ఫాలోవర్స్ ని అంతకంతకు రెట్టింపు చేసుకుంటుంది. తాజాగా అమ్మడు మరోసారి బాడీకార్న్ దుస్తుల్లో మురిపించింది. బ్లూ కలర్ పర్ఫెక్ట్ ఔట్ ఫిట్ తళుకు లీనింది. డిజైన్ మధ్యలో హిప్ మూవ్ మెంట్ ని హైలైట్ చేస్తూ అందమైన పువ్వుతో ఇచ్చిన ఇండికేషన్ సంథింగ్ స్పెషల్ గా నిలిచింది. ఇక హెయిర్ స్టైల్ మాత్రం అన్నింటిని మించి హైలైట్ అయింది. సంప్రదాయ జడ అందాన్ని కాస్త స్టైలిష్ గా ట్రై చేసింది. కాళ్లకు హైహీల్స్ ధరించడంతో మరింత ఎత్తుగా హైలైట్ అవుతుంది.

బ్లాక్ అండ్ వైట్ కాంబినేషన్ బ్యాక్ డ్రాప్ లో అమ్మడి ఫోటో సోషన్ అద్భుతం. నెక్ ని క్లీన్ గా ఉంచుతూ.. .చెవులకు అందమైన దిద్దులతో అలంకరించింది. ఇక రూపలావణ్యంలో ఎలాంటి మార్పులు లేవు. ఇండస్ట్రీకొచ్చిన ఆరంభంలో ఇప్పటికీ అదే బ్యూటీని మెయింటెన్ చేస్తుంది. ఈ విషయంలో కపూర్ బ్యూటీ ని గ్రేట్ అనాల్సిందే. వయసు చెప్పుకోవడానికి పెరుగుతుంది తప్ప! తన బ్యూటీకి కాదని మరోసారి ప్రూవ్ చేసింది. ప్రస్తుతం ఈ ఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

కపూర్ బ్యూటీని అభిమానులు ఇలా చూసి చాలా రోజులవుతుంది. దీంతో అమ్మడిపై అభిమానమంతా కామెంట్ల రూపంలోతెలియజేస్తున్నారు. ఇక అమ్మడి కెరీర్ సంగతి చూస్తే గత ఏడాది ఖాళీగానే ఉంది. ఈ ఏడాది మాత్రం - ఖేల్ ఖేల్ మే - చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. - రెయిడ్ -2 - షూటింగ్ కూడా పూర్తి చేసింది. మరో సినిమా ఆన్ సెట్స్ లో ఉంది.

**కేతికా శర్మ దేవత శక్తి కోసం అభ్యర్థిస్తుంది**

**ప్రగ్యా జైస్వాల్ డ్రెస్ మీరు ఆమె శైలిని దొంగిలించాలని కోరుకునేలా చేస్తుంది**

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com